మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :264 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 22-02-2025 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## అందుకే కృష్ణా నదీ జలాల విషయంలో

# తెలంగాణకు అన్యాయం



హైదరాబాద్: కృష్ణా ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకు లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మంజూరు చేసిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. %బూాదీజ%, డిండి, పాలమూరు-రంగారెడ్డికి నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కృష్ణా బేసిన్ ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్‌లో ఏటా 100 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని కోల్పోయామని తెలిపారు. బీఆర్ఎస్ నిర్లక్ష్యంతో దక్షిణ తెలంగాణలో కరవు పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. వచ్చే మూడేళ్లలో కృష్ణా ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన బీఆర్ఎస్ నాయకులకు కృష్ణా బేసిన్‌లో ఉన్న ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని చెప్పారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన ప్రాజెక్టులను కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 1.81 లక్షల కోట్ల తెలంగాణ ప్రజలను తాకట్టు పెట్టి కేసీఆర్ అప్పులు తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్ చేసిన నిర్లక్ష్యంతో ప్రతి సంవత్సరం 100 టీఎంసీల నీటిని నిలువ చేసుకునే సామర్థ్యాన్ని దక్షిణ తెలంగాణ ప్రాజెక్ట్‌లు కోల్పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పట్టించుకోకపోవడంతో ఆ ప్రాజెక్టుల నిర్మాణం ముందుకు సాగలేదని అన్నారు. కృష్ణా బేసిన్‌లోని కొన్ని ప్రాజెక్ట్‌లలో కాలువలు, డిస్ట్రిబ్యూటర్స్ నిర్మాణం అసంపూర్తిగా ఉన్న విషయం వాస్తవం కాదా ? అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు.


## ఆర్థికాభివృద్ధే మహిళా సమాఖ్య లక్ష్యం



నారాయణపేట: అన్నిరంగాల్లో మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నారాయణపేటలో ఇవాళ(శుక్రవారం) మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలోనే మొదటిసారి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలు ఆత్మగౌరవంతో బతుకుతారని తమ ప్రభుత్వం ప్రగాఢంగా నమ్ముతోందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాలను పునరుద్ధరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

## భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదు..

# మోదీ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: జాతీయ విద్యా విధానం కింద హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందంటూ తమిళనాడు ప్రభుత్వం, కేంద్రం మధ్య మాటల యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషల మధ్య ఎలాంటి శత్రుత్వం లేదని, ప్రతి భాష ఒకదానినొకటి సుసంపన్నం చేసిందని అన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారంనాడు జరిగిన 98వ అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనలో ప్రధాని మాట్లాడుతూ, భారత భాషల మధ్య ఎప్పుడూ శత్రుత్వం లేదని స్పష్టం చేశారు. "భారతీయ భాషలన్నీ ఒకదానికొకటి సుసంపన్న చేసుకున్నాయి. భాషా ప్రాతిపదికగ విభజనలు తెచ్చే ప్రయత్నాలు జరిగినా భారతదేశ ఉమ్మడి భాషా వారసత్వం తగిన సమాధానం ఇచ్చింది. ఇలాంటి అపోహలకు దూరంగా ఉంటూ అన్ని భాషాల సమున్నతికి పాటుపడటం ఒక సామాజిక బాధ్యతగా మనమంతా గుర్తించాలి. ఆ దిశగానే ఈరోజు మరాఠీ భాషతో సహా దేశంలోని అన్ని ప్రధాన భాషల్లోనూ విద్యను ప్రభుత్వం ప్రమోట్ చేస్తోంది" అని ప్రధాని అన్నారు. మహారాష్ట్ర యువత మరాఠీలోనే హైయర్ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, మెడికల్ స్టడీస్ చేస్తున్నరని చెప్పారు. లిటరేచర్ అనేది సమాజానికి అద్దంలాంటిదని, సమాజానికి ఒక నిర్దేశకత్వం చూపుతుందని వివరించారు. రిటరరీ సదస్సులు, సంస్థలు ఈ దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద భాషా వైవిధ్యం కలిగి ఉందని, భాషా వైవిధ్యం మన ఐక్యతకు ప్రాథమిక ఆధారమని మోదీ అన్నారు. జాతీయ విద్యావిధానంతో త్రిభాషా సూత్రాన్ని విధించే ప్రయత్నంలో తమపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తున్నరంటూ తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, డిప్యూటీ సీఎం ఉదయనిధి విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు వ్యవహారంలో

# కీలక పరిణామం

హైదరాబాద్, ఫిబ్రవరి 21: కాళేశ్వరం ప్రాజెక్టులో కింది కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను క్వాష్ చేయాలని కేసీఆర్ తరుపు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. ఫిర్యాదుదారుడు రాజలింగమూర్తి చనిపోయాడు కాబట్టి కింది కోర్ట్ ఇచ్చిన ఆదేశాలు ఎత్తివేయాలని కేసీఆర్ తరుపు న్యాయవాది కోరారు. ఫిర్యాదుదారుడు హత్యకు గురైనట్లు న్యూస్‌లో చూశామని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఫిర్యాదుదారుడు చనిపోయిన తరువాత కేసు విచారణ అర్హత ఉండదు కదా అని న్యాయస్థానం పేర్కొంది. ఫిర్యాదుదారుడు చనిపోయినా కూడా కేసును కొనసాగించవచ్చని పీపీ వాదనలు వినిపించారు. అవినీతి జరిగిందన్న కేసు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని భూపాలపల్లి కోర్ట్ ఇచ్చిన ఆర్డర్‌ను కేసీఆర్, హరీష్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. దీనిపై ఈరోజు (శుక్రవారం) న్యాయస్థానంలో విచారణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని గతంలో భూపాలపల్లి కోర్ట్‌లో హత్యకు గురైన సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి ప్రైవేటు పిటిషన్ చేశారు. ఈ కేసులో కేసీఆర్‌తో పాటు హరీష్ రావు, మెగా కృష్ణా రెడ్డి, మిగిలిన ప్రతివాదులకు భూపాలపల్లి జిల్లా కోర్ట్ నోటీసులు ఇచ్చింది. వ్యక్తిగతంగా విచారణకు రావాల్సిందిగా జూలై 10, 2024 నోటీసులు ఇచ్చింది భూపాలపల్లి కోర్టు.


## అస్వస్థతకు గురైన సోనియా గాంధీ..



కాంగ్రెస్ అగ్రనేత, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆస్పత్రిలో చేర్పించారు. గురువారం(ఫిబ్రవరి 20) కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సోనియా గాంధీ ఆస్పత్రిలో చేరినట్టు గంగా రామ్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందన్నారు. శుక్రవారం డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రత్యేక వైద్యుల బృందం ఆమెను పర్యవేక్షిస్తున్నట్టు తెలుస్తోంది.గురువారం (ఫిబ్రవరి 20, 2025) నాడు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. ఆ తర్వాత ఆమెను సర్ గంగారాం ఆసుపత్రిలో చేర్చారు. వార్తా సంస్థ పిటిఐ నివేదిక ప్రకారం, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగానే ఉంది. డిసెంబర్ 2024 నాటికి సోనియా గాంధీకి 78 సంవత్సరాలు నిండుతాయి. "కడుపు సంబంధిత సమస్య కారణంగా ఆమె ఆసుపత్రిలో చేర్చారు. అయితే, పెద్దగా ఆందోళన చెందాల్సిన విషయం ఏమీ లేదు. శుక్రవారం ఉదయం నాటికి ఆయన ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది. ఆమె డాక్టర్ సమిరాన్ నంది సంరక్షణలో ఉన్నారు" అని సర్ గంగా రామ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ బోర్డు చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ చెప్పారు.

అనారోగ్య కారణాల వల్ల, సోనియా గాంధీ 2024 డిసెంబర్‌లో కర్ణాటకలోని బెల్గాంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (%జఔజ%) సమావేశానికి హాజరు కాలేదు. 2024 సెప్టెంబర్‌లో కూడా సోనియా గాంధీ అనారోగ్యం కారణంగా సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేరారు. అప్పుడు ఆమెకు తేలికపాటి జ్వరం వచ్చింది. ఆ తర్వాత పూర్తిగా కోలుకుని రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు.సోనియా గాంధీ చివరిసారిగా 2025 ఫిబ్రవరి 13న రాజ్యసభలో పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా బహిరంగంగా కనిపించారు. రాష్ట్రపతి ప్రసంగానికి సంబంధించి ఆమె చేసిన ప్రకటనపై రాజకీయాలు చాలా వేడెక్కాయి. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 2025 జనవరి 15న పార్టీ కొత్త ప్రధాన కార్యాలయమైన ఇందిరా భవన్‌ను ప్రారంభించారు. సోనియా గాంధీ పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న కాలంలో ఈ భవన నిర్మాణం ప్రారంభమైంది.

# అన్నిరంగాల్లో విజనరీ నేతలు తయారు కావాలి..



న్యూఢిల్లీ: వివిధ రంగాల్లో మార్పు తెచ్చే విజనరీ నేతలు తయారు కావాలని, స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్ షిప్ ఇందుకు ఎంతో దోహదపడుతుందని తాను ఆశిస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో శుక్రవారంనాడు జరిగిన 'సోల్' లీడర్‌షిప్ సదస్సులో ప్రధాని మాట్లాడుతూ, వికసిత్ భారత్ (అభివృద్ధి భారతం) జర్నీలో స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ ఇన్‌స్టిట్యూషన్ ప్రారంభించడం ఒక ల్యాండ్‌మార్క్ అవుతుందన్నారు. "జాతి నిర్మాణంలో పౌరుల అభివృద్ధి కీలకం. మనకు ప్రతి రంగంలోనూ ఉన్నత స్థాయి నాయకులు కావాలి. ఆ దిశగా మన ప్రయాణంలో స్కూల్ ఆఫ్

2లో

# అన్నిరంగాల్లో విజనరీ నేతలు తయారు కావాలి..

అల్టిమేట్ లీడర్‌షిప్ కీలకమైన ముందడుగు అవుతుంది" అని మోదీ అన్నారు. గిఫ్ట్ (%+×ఖీ%) సిటీ సమీపంలో సోల్ కొత్త క్యాంపస్ త్వరలోనే ప్రారంభమవుతుందని, ఆర్కిటెక్చరల్ అచీవ్‌మెంట్ ఇదొక బెంచ్‌మార్క్ అవుతుందని అన్నారు. ఇందుకు సంబంధించిన మోడల్, ప్లాన్‌ను తనకు చైర్మన్ చూపించారని చెప్పారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లోనే నాయకత్వం అవసరం ఉందని మోదీ చెప్పారు. యువ నేతలతోనే ఇండియాలో మార్పు సాధ్యమని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ప్రధాని గుర్తు చేశారు. వందమంది శక్తివంతులైన యువతీయువకులను తనకు ఇస్తే ఇండియాను మార్చి చూపిస్తానని ఆయన చెప్పేవారని, సరైన నాయకులతో ఇండియా కేవలం ఫ్రీడం పొందడమే కాకుండా గ్లోబల్ లీడర్‌గా కూడా నిలుస్తుందని తాను బలంగా నమ్ముతానని ప్రధాని చెప్పారు.ఇండియా గ్రోత్ గురించి మోదీ వివరిస్తూ 21వ శతాబ్దిలో వికసిత్ భారత్ కోసం ప్రతి ఒక్క భారతీయుడు ఈరోజు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని చెప్పారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో ప్రతి రంగంలోనే ఉత్తమ నాయకత్వం అవసరమని, అది కేవలం రాజకీయాలకే పరిమిత కారాదని అన్నారు. వాణిజ్యం, సైన్స్, టెక్నాలజీ, గవర్నెన్స్‌లోనూ అత్యున్నత నాయకత్వం అవసరమని చెప్పారు. ది స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్‌షిప్ రేపటి నేతలను రూపొందిస్తుందనే నమ్మకం తనకుందని, ఇందులో కొందరు రాజకీయాల్లోనూ కీలకం కావచ్చని అన్నారు. ఏ దేశమైనా అభివృద్ధి సాధించింది అంటే సహజంగా అందులోని సహజవనరుల పాత్ర కీలకంగా ఉంటుంది. అంతకంటే ఎక్కువగా మానవవనరుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుందిగుజరాత్ ప్రగతిని ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, గుజరాత్, మహారాష్ట్ర విడిపోయినప్పుడు గుజరాత్ ఎలాంటి వనరులు లేకుండా ఎలా అభివృద్ధి చెందుతుందనే ఆందోళన వ్యక్తమయిందని చెప్పారు. గుజరాత్‌లో బొగ్గు లేదు, కీలకమైన సహజవనరులు లేవు, నీళ్లు లేవు, కేవలం ఎడారి, పాకిస్థాన్ సరిహద్దు అని చెప్పేవారని గుర్తు చేశారు. అయితే ఆ రాష్ట్రంలో ఉన్న నాయకుల కారణంగా గుజరాత్ మంచి అభివృద్ధి సాధించిందని, ఎకనామిక్ పవర్‌హౌస్‌గా నిలిచిందని అన్నారు.సోల్ కాంక్లేవ్‌లో భూటాన్ ప్రధాని షేరింగ్ తోబ్గే పాల్గొన్నారు. 'సోల్' అనేది మోదీకి వచ్చిన కళాత్మక ఆలోచన అని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. యువతను శక్తివంతగా రూపొందించడంలో మోదీకి ఉన్న అచంచల విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు. తాను ఒక విద్యార్థిగానే ఇక్కడకు వచ్చానని, ప్రపంచంలోనే గొప్ప నేతగా పేరున్న నరేంద్ర మోదీ నుంచి నాయకత్వ పాఠాలు నేర్చుకునే అవకాశం తనకు లభించిందని అన్నారు. సరైన నాయకులు దేశాన్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకువెళ్తారని, అలాంటి నాయకుడే మోదీ అని ప్రశంసించారు. మోదీ తనకు పెద్దన్న వంటి వారని అన్నారు.

## కొండాపూర్ లో నాలా విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : అభివృద్ధి,సంక్షేమం అగకూడదనే ఉదేశ్యం తో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫుర్ నగర్ కాలనీలోని జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు రూ.11 కోట్ల 55 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే (%=జజ% బాక్స్ డ్రైన్ ) వరద నీటి కాలువ నిర్మాణం పనులకు శుక్రవారం కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని, నాల విస్తరణ పై ప్రణాళికలు రూపొందించి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు.అభివృద్ధి,సంక్షేమం అగకూడదనే ఉదేశ్యం తో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చేస్తున్నామని చెప్పారు.నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో రాజీ పడకూడదని పనులలో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి అధికారులు,డీఈ రాజు, ఏఈ నిఖిల్,మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు, సీనియర్ నాయకులు ఉట్ల కృష్ణ, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, శ్రావణ్ యాదవ్, ఉట్ల దశరథ్, రజినీకాంత్,శ్రీనివాస్, కావూరి అనిల్ , నరేష్, వినయ్ స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి తెలుగు మాతృభాషా దినోత్సవం




దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి మాతృభాష దినోత్సవం జరుపుకున్నారు,ఈ సందర్భంగా. పాఠశాల కరెస్పాండెంట్ తోటకూరి కృష్ణ ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న మాట్లాడుతూ, విశిష్ట వ్యవహా రికం పేరట వాడుక భాషలో బోధనకు ఆయన పెద్దపీట వేశారు. శ్రీకాకుళం జిల్లాలోని పర్వతాల పేటలో 1863 ఆగస్టు 29న వీర్రాజు వెంకమ్మ దంపతులకు గిడుగు రామ్మూర్తి జన్మించాడని తెలిపారు. ఆ తర్వాత ఏవీఎన్ కాలేజీ ప్రధానధ్యాపకుడు శ్రీనివాస్ అయ్యంగార్ , గురుజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి పంతులు కలిసి వ్యవహారిక భాషలో బోధనోద్యమానికి శ్రీకారం చుట్టారు. అప్పటికే రామ్మూర్తి వ్యవహారిక భాషలో బోధన కోసం ప్రచారం చేయడం ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలోని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు .

# సీఎం, కేంద్ర మంత్రి పర్యటనలో భద్రతాలోపం..

హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ల భద్రతలో లోపం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన గురువారం(ఫిబ్రవరి 20) రాత్రి జరిగింది. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ఒక వివాహ వేడుకలో పాల్గొనడానికి చండీగఢ్ చేరుకున్నారు. వివాహ వేడుక నుండి తిరిగి వస్తుండగా సీఎం సైనీ, ఖట్టర్ ఒకే కారులో ప్రయాణిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆయనను తన సంత్ కబీర్ కుతిర్ ప్రభుత్వ నివాసం నుండి హర్యానా నివాస్ కు దింపబోతున్నారు. ఈ సమయంలో అతని కాన్వాయ్ దాదాపు 15 నిమిషాల పాటు రోడ్డుపైనే నిలిచిపోయింది.నిజానికి, హర్యానా-పంజాబ్ ముఖ్యమంత్రి నివాసం నుండి పంజాబ్-హర్యానా హైకోర్టు, సచివాలయం వైపు వెళ్లే మార్గంలో హర్యానా-పంజాబ్ భవన్ ఉన్నాయి. ప్రధాన రహదారి నుండి హర్యానా నివాస్, పంజాబ్ భవన్ వైపు లింక్ రోడ్డులో ప్రవేశానికి ఒక గేటును ఏర్పాటు చేశారు. ఈ సమయంలో, సీఎం నయాబ్ సైనీ, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కాన్వాయ్ హర్యానా నివాస్ వైపు తిరిగినప్పుడు, గేటు మూసివేశారు.ఈ ద్వారం తాళం పంజాబ్ భవన్ గార్డు వద్ద ఉంది. దీని కారణంగా, సీఎం నయాబ్ సైనీ, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కాన్వాయ్‌ను దాదాపు 15 నిమిషాల పాటు రోడ్డుపై నిలిపివేసి, పంజాబ్ గార్డు నుండి తాళాలు తీసుకున్న తర్వాత గేటు తెరిచారు. ఈ సంఘటన తర్వాత, హర్యానా పోలీసులు, హర్యానా సిఐడి అప్రమత్తమయ్యాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. కాన్వాయ్ ఆగకపోవడం, ముందుకు వెళ్లే మార్గం స్పష్టంగా లేకపోవడంపై దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ విషయంలో ఏ అధికారి కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు.ఎంపీ సీఎం మోహన్ యాదవ్ భద్రతలో లోపం

ఇటీవల, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ భద్రతలో లోపం వెలుగులోకి వచ్చింది. రుద్రసాగర్ పై నిర్మించిన చక్రవర్తి అశోక సేతు వంతెనను ప్రారంభించడానికి ముఖ్యమంత్రి ఉజ్జయిని వచ్చినప్పుడు ఈ సంఘటన జరిగింది. దీని కోసం ఒక వేదికను నిర్మించారు. దానిపైకి పెద్ద సంఖ్యలో ప్రజలను సైతం అనుమతినిచ్చారు. ఇంతలో ఒక యువకుడు అక్కడికి చేరుకున్నాడు. ఆ యువకుడు తనను తాను ప్రోటోకాల్ ఆఫీసర్‌గా పరిచయం చేసుకుని వేదికపైకి ఎక్కాడు. అతని కార్యకలాపాలు అనుమానాస్పదంగా అనిపించినప్పుడు, అధికారులు అతన్ని ఆపి ప్రశ్నించగా. ఆ యువకుడు ముఖ్యమంత్రితో ఫోటో దిగాలనుకుంటున్నానని వారితో చెప్పాడంతో అంతా షాక్ అయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



దేవర్పుల ( నమస్తే హైదరాబాద్) : పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో

దేవరుప్పుల మండలం రామచంద్రపురం గ్రామ కుర్నాల మోతాజీ - లక్ష్మి దంపతుల కుమార్తె లావణ్య- అరవింద్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన, కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు కేత్వల నరసయ్య మండల బీసీ సెల్ అధ్యక్షులు కడబోయిన గణేష్ బోనగిరి యాకస్వామి,దావెరా అనిల్ మాజీ ఎంపీటీసీ జాకిర్ ,రెడ్డిరాజుల రమేష్, కడబోయిన వెంకన్న, దౌపటి నర్సయ్య, కోల్కొండ గ్రామ మాజీ సర్పంచ్ కుర్నాల రవి, అప్పిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంటూరి నర్సింగరావు, ఎన్ ఐ సి యు మండల అధ్యక్షులు ఉమేష్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గానుపాక ప్రదీప్, అమృతం వెంకటేశ్వర్లు, పులిగిల్ల అఖిల్,కైరిక ఆంజనేయులు, మారిజోడు మల్లయ్య, నాలుగని సోమాజి తదితరులు ఉన్నారు.

## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా జగదీశ్వర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల అనంతరం గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. తనపై నమ్మకంతో సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల శ్రీధర్ బాబు,మేయర్.గద్వాల్ విజయలక్ష్మి లకు జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సీఎం,మంత్రులు నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో ముందుకు సాగుతామని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,తమ దృష్టికి వచ్చిన ప్రతి మౌళికవసతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాలనీ,బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ ఫిబ్రవరి 21(నమస్తే హైదరాబాద్)

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం,పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (22.02.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1200 నుండి 1230 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్ జి కే బ్లాక్స్, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, ఎమరల్డ్ హైట్స్, సూర్య నగర్, మధ్యాహ్నం1400 నుండి 1430 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు అన్నజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ ఐ జి, జైపూర్ కాలనీ, సత్య నగర్ కాలనీ, ఇంద్రనగర్ ఓల్డ్ విలేజ్, మధ్యాహ్నం1500 నుండి 1530 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు పోచారం విలేజ్, డాక్టర్స్ కాలనీ, విజయ్ సాయి ఎన్క్లేవ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## రంగరాజన్‌పై దాడి కేసు.. కోర్టుకు వీరరాఘవరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 21: చిలుకూరు దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి కేసులో ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని పోలీసులు రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు. మూడు రోజులపాటు కస్టడీలో వీర రాఘవరెడ్డిని పోలీసులు విచారించారు. కస్టడీ ముగియడంతో రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచి ఆ తరువాత వీర రాఘవరెడ్డిని చంచల్‌గూడా జైలుకు తరలించనున్నారు. వీర రాఘవరెడ్డి తెలుగు రాష్ట్రాల్లోని ఆరు ప్రధాన ఆలయాలకు వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. పలుచోట్ల రామరాజ్య స్థాపన కోసం ఫండ్స్ వసూలు చేసినట్టు విచారణలో బయటపడింది. వీర రాఘవరెడ్డికి సంబంధించిన బ్యాంక్ స్టేట్‌మెంట్ కోసం బ్యాంక్‌కు మొయినాబాద్ పోలీసులు లేఖ రాశారు. ఎప్పటి నుంచి విరాళాలు సేకరించారనే దానిపై వివరాలు రాబట్టారు పోలీసులు. ప్రస్తుతం వీర రాఘవరెడ్డి బ్యాంక్ అకౌంట్‌లో 20,000 మాత్రమే ఉన్నట్టు గుర్తించారు. ఈ కేసులో మొత్తం 20 మందిని ఇప్పటి వరకు అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. మరో నలుగురు పరారీలో ఉండగా... వారి కోసం మొయినాబాద్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# గంజాయి అమ్ముతూ ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ ...




**నమస్తే హైదరాబాద్ :** ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం గిద్దలూరు అర్బన్ కాలనీలో గంజాయి అమ్ముతూన్నా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నా గిద్దలూరు హర్బన్ సిఐ సురేష్ వారి బృందం...ముగ్గురిలో ఒకరు గిద్దలూరు సంబంధించిన వ్యక్తి కాగా మరో ఇద్దరు తెలంగాణ సంబంధించిన వ్యక్తులు వీరి వద్ద నుంచి మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ప్రెస్ మీట్ లో మార్కాపురం డిఎస్పి యు నాగరాజు తెలిపారు ...అలాగే గిద్దలూరు ఏరియాలో గంజాయి బ్యాచ్ పై ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలతో నిఘా వ్యవస్థను రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు... ప్రెస్ మీట్ లో మార్కాపురం డిఎస్పి యు నాగరాజు గిద్దలూరు హార్బన్ సీఐ సురేష్ రూరల్ సీఐ రామకోటయ్య పోలీస్ బృందం పాల్గొన్నారు...

# రక్త దానం పై వ్యాసరచన పోటీలు

## రక్తదానంపై అవగాహన కల్పించిన ఎస్సై సురేష్





**నమస్తే హైదరాబాద్ :** గుత్తి పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల నందు రెడ్ ప్లస్ సంస్థ వ్యవస్థాపకుడు సయ్యద్ షెక్షావలి ఆధ్వర్యంలో రక్తదానంపై వ్యాసరచన పోటీలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుత్తి ఎస్ ఐ సురేష్ హాజరయ్యారు. ఎస్ ఐ సురేష్ మాట్లాడుతూ 18 సంవత్సరాల దాటిన యువతి, యువకులు, ప్రతి మూడు నెలలకోసారి స్వచ్ఛందంగా రక్తం ఇవ్వచ్చు, రక్తం ఇస్తే ఏమీ కాదు రక్తదానం చేయడం వల్ల బిపి, షుగరు, గుండెపోటు వచ్చే వ్యాధులు అవకాశం తగ్గుతాయని తెలిపారు.కార్యక్రమం అనంతరం వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులకు రెడ్ ప్లస్ సంస్థ ద్వారా గణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల హెచ్ఎం ఉషారాణి, రెడ్ ప్లస్ సంస్థ కార్యదర్శి షేక్ మాఫిర్, సభ్యులు ఖాజా మైనుద్దీన్, హరికృష్ణ, సాయి , అరుణ్, సోము, పాఠశాల సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజులు పనిని దినాలను కల్పించాలి..




**నమస్తే హైదరాబాద్ :** ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ కందుకూరు ,రీజనల్ ఆఫీస్ ,బ్యాంకుల నుంచి యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ సభ్యులు నిరసనలో పాల్గొన్నారు. వీరి ప్రధాన డిమాండ్స్ ఏమిటంటే బ్యాంక్ లో ప్రతి క్యాడర్లో ఉన్నటువంటి అన్ని రిక్రూట్మెంట్స్ జరపాలని, ఐదు రోజుల పని దినాలను కల్పించాలని అన్నారు.వర్క్ ఎన్విరాన్మెంట్ లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని, ఔట్సోర్సింగ్ జాబ్స్ ను నిలిపివేయాలని 12వ వేతన సవరణలో పెండింగ్ ఇష్యూస్ని పరిష్కరించాలని కోరారు, బ్యాంకులో ప్రైవేటీకరణ నిలిపివేయాలని ప్రధాన అజెండాగా నిరసన తెలిపారు, కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే మార్చి నెలలో 24 25 తేదీల్లో దేశవ్యాప్త సమ్మెకు పిలుపును కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మెయిన్ బ్రాంచ్ లోకల్ సెక్రెటరీ నరేష్ సెక్రటరీ శ్రీనివాసులు, రీజనల్ ఆఫీస్ సెక్రటరీ కిరణ్ తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపునకు కృషి చేయాలి.. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు





**నమస్తే హైదరాబాద్ :** ,ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వినుకొండపట్టణంలోవినుకొండ పట్టణం, రూరల్, బొల్లాపల్లి, ఈపూరు, శావల్యాపురం, నూజెండ్ల తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, క్లస్టర్, బూత్ లెవెల్ ఇన్చార్జి ల సమావేశం శుక్రవారం జరిగింది. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు కోసం దిశా నిర్దేశం చేశారు.ఉద్యోగ, వ్యాపార వివిధ రంగాల్లో ఇతర ప్రాంతాల్లో ఉన్న ఈ ప్రాంత వాసులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు, వారిని ఈ ప్రాంతాలకు వచ్చే విధంగా తీసుకోవలసిన చర్యలను చర్చించారు. గ్రామాలకు వచ్చిన ఓటర్లను కలుసుకొని వారితో రాష్ట్ర అభివృద్ధిపై చర్చిస్తూ పోలింగ్ కేంద్రం వద్దకు ఓటర్లను తరలించి, ఓటు వేసేలా కృషి చేయడంపై వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు పిలుపునిచ్చారు.



# దామవరం వద్ద నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం ను శుక్రవారం సందర్శించారు.


**నమస్తే హైదరాబాద్ :** (మం) రన్ వే స్థలం త్వరితగతిన ఎయిర్పోర్ట్ నిర్మాణం పై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అధికారులకు వివరించారు. - ఎయిర్పోర్టు నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులకు భరోసా ఇచ్చారు.

ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు రామాయపట్నం పోర్టు అనుసంధానం చేస్తూ నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టు అన్నారు.ఎయిర్ పోర్టు నిర్మాణంతో పెరగనున్న యువతకు ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు.- నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు భూమి పూజ చేస్తే వైసిపి పాలనలో అడుగు ముందుకు పడని పరిస్థితి ఉందని తెలిపారు.700 ఎకరాల భూసేకరణ పూర్తయిందని, మిగిలిన భూసేకరణ త్వరలో పూర్తి చేస్తామని తెలియజేశారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ సహకారంతో త్వరలో కావలి అభివృద్ధి చెందబోతుందని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో కావలి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందబోతుందని పేర్కొన్నారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి తెలుగువాడు కావడం ఎయిర్పోర్ట్ పనులువేగవంతమయ్యాయనీ వివరించారు.ఒక్కరోజు వ్యవధిలో అధికారులను ఢిల్లీ నుంచి ఇక్కడికి పంపడం రామ్మోహన్ నాయుడు చొరవ అని పేర్కొన్నారు. ఇండో సెల్, బిపిసిఎల్అనేక కంపెనీలు నెల్లూరు వైపు అడుగులు పడుతున్నాయని స్పష్టం చేశారు.గ్రామస్తులు ఇబ్బంది పడకుండా పరిశ్రమలు తీసుకురావడమే మా లక్ష్యం అని చెప్పారు.రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు ఎయిర్పోర్ట్ నిర్మాణం నెల్లూరు జిల్లా వాసుల చిరకాల కల టీడీపీ ఎన్డీఏలో భాగస్వామ్యం కావడం రాష్ట్ర అభివృద్ధికి బలంగా దోహదపడుతుందని తెలియజేశారు.తమ భూములు కోల్పోతున్న ఈ ప్రాంత అభివృద్ధికి రైతులు ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు.కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ ప్రస్తుతం మన దగ్గర ఉన్న భూములతో ఎయిర్ పోర్టు పనులు ప్రారంభించవచ్చునని తెలి పారు.- ఎయిర్పోర్ట్ భూముల సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం అని పేర్కొన్నారు.

# సినిమా




## స్ట్రీమింగ్ ఎక్కడంటే



హారర్ సినిమాలు చూడడమంటే మీకు ఇష్టమా.. ? అయితే ఇది మీకోసమే. మరాఠీ జానపద కథ ఆధారంగా రూపొందించిన హారర్ థ్రిల్లర్ మూవీ తుంబాడ్. మొదటిసారి థియేటర్లలో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కానీ గతేడాది రీరిలీజ్ చేయగా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డ్స్ తిరగరాసింది. 2018లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు అంతగా రెస్పాన్స్ రాలేదు. కేవలం రూ. 12 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ఇక గతేడాది విడుదల కాగా.. ఊహించని రెస్పాన్స్ వచ్చింది. ఏకంగా రూ. 31 కోట్లు వసూలు చేసింది. రీరిలీజ్ లోనూ అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా తుంబాడ్ హిస్టరీ క్రియేట్ చేసింది. ఈ మూవీ గతంలో రెండు ఓటీటీ ప్లాట్ ఫామ్స్ లో స్ట్రీమింగ్ అయ్యింది. కానీ రీరిలీజ్ సమయంలో ఓటీటీలో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి ఓటీటీలోకి వచ్చేసింది.ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతుంది. గతంలో ఈ చిత్రం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అయ్యేది. కానీ ఇప్పుడు అందులో కనిపించడం లేదు. తాజాగా ప్రైమ్ వీడియోలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. ముంజ్యా, స్త్రీ 2 లాంటి హారర్ కామెడీ మూవీస్ థియేటర్లలో హిట్ కావడంతో.. అదే సమయంలో విడుదలన తుంబాడ్ మూవీ సైతం మంచి రెస్పాన్స్ అందుకుంది.

తుంబాడ్ సినిమా విషయానికి వస్తే.. వందేళ్లలో అసలు ఎవరూ వెళ్లని చోటికి వెళ్లి మరీ తుంబాడ్ సినిమా షూటింగ్ జరపడం విశేషం. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ కూడా ప్లాన్ చేస్తున్నారు. రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహించిన ఈ తుంబాడ్ మూవీలో సోహమ్ షా ప్రధాన పాత్ర పోషించారు. అనుక్షణం వణుకుపుట్టించే సీన్స్.. ఊహించని ట్విస్టులతో ఆద్యంతం ప్రేక్షకులను కట్టిపడేసింది ఈ సినిమా.

## గుండె నరాలు మూసుకుపోతే శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే!



గుండె ధమనులలో రక్తం గడ్డకట్టడం, వాపు, రక్త ప్రసరణ సరిగా లేకపోవడం ప్రారంభమైనప్పుడు గుండెకు ఆక్సిజన్ అందకపోవడం ప్రారంభమవుతుంది. దీనివల్ల గుండె ధమనులు మూసుకుపోతాయి. దీని ప్రారంభ లక్షణాలు చెమటలు పట్టడం, ఛాతీ నొప్పి, నిరంతర నొప్పి మొదలైనవి. వీటిలో గుండెపోటు, కరోనరీ ఆర్టరీ వ్యాధి (%జూాణ%), గుండె కండరాల వ్యాధి, గుండె కవాట వ్యాధి, మందుల దుష్ప్రభావాలు ఉన్నాయి. సీఏడీ అనేది గుండె కండరాలకు రక్త ప్రవాహాన్ని పరిమితం చేసే ఒక పరిస్థితి. అలాగే ఇది గుండెపోటు, అసాధారణ గుండె లయ లేదా గుండె వైఫల్యానికి దారితీస్తుంది.

గుండె ధమనులలో తీవ్రమైన అడ్డంకులు ఏర్పడితే, శరీరంపై వివిధ లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. ఇది రోగులకు తల తిరుగుతున్నట్లు అనిపించడంతో ప్రారంభమవుతుంది. ఇది తీవ్రమైన, సాధారణ సమస్య. అందువల్ల దానిని విస్మరించడం చాలా కష్టం. గుండె ఆగిపోవడం వల్ల శరీరం అనేక సమస్యలను ఎదుర్కొంటుంది.హార్ట్ బ్లాక్ అనేది ఒక సమస్య. దీనిలో హృదయ స్పందన సిగ్నల్ మీ గుండెపై గదుల నుండి మీ గుండె దిగువ గదులకు సరిగ్గా ప్రయాణించదు. సాధారణంగా స్పందన సంకేతాలు మీ గుండె పై గదులు (కర్ణిక) నుండి కింది గదులకు (జఠరికలు) ప్రయాణిస్తాయి.

సిగ్నల్ మీ %ూాం% నోడ్ గుండా వెళుతుంది. ఇది మీ పై గదుల నుండి మీ దిగువ గదులకు విద్యుత్ కార్యకలాపాలను అనుసంధానించే కణాల సమూహం. మీకు హార్ట్ బ్లాక్ ఉంటే సిగ్నల్ అరుదుగా మీ జఠరికలను చేరుతుంది. గుండెపోటుకు దారితీసే మూసుకుపోయిన ధమని మొదటి లక్షణం ఛాతీ నొప్పి కావచ్చు. ఒక వ్యక్తికి హార్ట్ బ్లాక్ సమస్య వచ్చినప్పుడు, వారికి మొదట ఛాతీ నొప్పి వస్తుంది. అందుకే ఛాతీ నొప్పిని విస్మరించకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## భార్యాభర్తల ఐడియా అదిరింది.. ఇంట్లో కూర్చుని ఏడాదికి రూ.50 లక్షల సంపాదన!

పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపిస్తున్నారు ఈ భార్యాభర్తలు. చాలా మంది ఉద్యోగాలతో సంపాదించాలని భావిస్తుంటారు. కానీ వీళ్లు మాత్రం ఉద్యోగాల వైపు చూడకుండా వ్యాపారం వైపు అడుగులు వేశారు. ఎంతో మంది ఉద్యోగంలో ఉండే జీతం కంటే వ్యాపారాల్లో భారీగా సంపాదిస్తున్నారు. ఎందరో వ్యాపారాలు ప్రారంభించి మంచి రాబడి సాధిస్తున్నారు. ఒక జంట ఇంట్లో కూర్చొని ప్రతి సంవత్సరం రూ. 50 లక్షలు సంపాదిస్తున్నారునాగ్‌పూర్‌కు చెందిన అక్షయ్ హెూల్, అతని భార్య దివ్య లోహ్కరే హెూల్ ఉద్యోగాల వైపు చూడకుండా వ్యాపారం దిశగా అడుగులు వేశారు. సంపాదన కోసం వినూత్నంగా ఆలోచించారు. వారు కొత్తగా, సొంతంగా ఏదైనా చేయడం ద్వారా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. వారి దృష్టి ప్రపంచంలోని అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాలలో ఒకటైన కుంకుమ పువ్వుపై పడింది. కుంకుమ పువ్వు ఖరీదు బంగారం అంత ఖరీదైనది ఉంటుంది. ఇది కాశ్మీర్‌లోని అతి చల్లని వాతావరణంలో మాత్రమే పెరుగుతుంది. కాశ్మీరీలు, సాంప్రదాయకంగా పొలాల్లో కుంకుమ పువ్వును పండిస్తారు. సాంప్రదాయ నేల, నీటిపారుదల అవసరం లేకుండా వారు ఏరోపోనిక్స్ ఉపయోగించి కుంకుమ పువ్వును విజయవంతంగా పండించారు.కాశ్మీర్‌లోని చల్లని శీతాకాలాలు, పొడి వేసవికాలం కుంకుమపువ్వు సాగుకు అనువైనవి. అక్షయ్ -దివ్య సాంప్రదాయ పద్ధతులను సవాలు తీసుకుని సాంకేతికత సహాయం తీసుకున్నారు. మొదట, వారు రెండు సంవత్సరాలలో దశలవారీగా కాశ్మీర్‌లో మూడున్నర నెలలు గడిపారు. వారు సాంప్రదాయ కుంకుమపువ్వు సాగును అధ్యయనం చేశారు.వీరు ఒక చిన్న ప్రయోగంతో ప్రారంభించారు. వారు మొదట కేవలం 1 కిలో కుంకుమపువ్వు విత్తనాలను కొనుగోలు చేసి నాగ్‌పూర్‌లో పండించడానికి ప్రయత్నించారు. ప్రారంభంలో వారు కొన్ని గ్రాముల కుంకుమపువ్వును మాత్రమే పండించారు. అయినా వారు ఏ మాత్రం నిరాశ పడకుండా ముందుకు సాగారు. తరువాత వారు 350 కిలోల కుంకుమపువ్వు విత్తనాలను కొనుగోలు చేశారు. ఈసారి వారు దాదాపు 1,600 గ్రాముల (1.6 కిలోలు) కుంకుమపువ్వును పండించగలిగారు.

ఏరోపోనిక్ టెక్నిక్ అంటే ఏమిటి?

ఏరోపోనిక్ టెక్నిక్‌లో నేల, గాలి అవసరం లేకుండా మొక్కలను పెంచుతారు. దీంతో పొగమంచు చెదిరిపోతుంది. దీని కారణంగా మొక్కలకు నీరు పెట్టవలసిన అవసరం లేదు. ఈ టెక్నిక్ స్థలాన్ని ఆదా చేయడమే కాకుండా పర్యావరణ అనుకూలమైనది కూడా. తమ ఇంటి లోపల కుంకుమ పువ్వులు పెంచుకోవడానికి 400 చదరపు అడుగుల స్థలాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వారు దానికి సౌర విద్యుత్తును అనుసంధానించారు. ఇది వారి విద్యుత్ ఖర్చులను తగ్గించడమే కాకుండా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో కూడా సహాయపడింది. ఇప్పుడు, అక్షయ్, అతని భార్య సంవత్సరానికి రూ. 50 లక్షలు సంపాదిస్తున్నారు.

ఏరోపోనిక్ టెక్నిక్‌తో తాము కుంకుమ పువ్వులను మాత్రమే కాకుండా, మా ప్రాంతంలో అందుబాటులో లేని ఇతర రకాల పంటలను కూడా పండించవచ్చని చెబుతున్నారు.

అక్షయ్ మాట్లాడుతూ.. వారి విజయం అనేక మందిని ఏరోపోనిక్ కుంకుమ సాగును అన్వేషించడానికి ప్రేరేపించిందని అన్నారు. గత రెండు సంవత్సరాలలో ఈ జంట 150 మంది రైతులకు శిక్షణ ఇచ్చారు. వీరిలో 29 మంది ఇప్పటికే మహారాష్ట్ర అంతటా తమ సొంత కుంకుమపువ్వు యూనిట్లను ఏర్పాటు చేసుకున్నారు. వారు పాల్గొనేవారికి రూ. 15,000 రుసుముతో శిక్షణా సెషన్‌లను నిర్వహిస్తారు.

వారి పద్ధతి ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి దాని దీర్ఘకాలిక లాభదాయకత. కుంకుమ పువ్వు విత్తనాలను కొనుగోలు చేయడం అనేది ఒకేసారి పెట్టుబడి అని, ఇది సంవత్సరాల తరబడి రాబడిని ఇస్తుందని అక్షయ్ చెబుతున్నారు. తక్కువ వ్యవధిలో వారు ఇప్పటికే రూ. 1.3 కోట్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు తెలుస్తోంది. సాంప్రదాయ వ్యవసాయ జ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతతో అనుసంధానించడం వ్యవసాయంలో ఎలా విప్లవాత్మక మార్పులు చేయగలదో వారి విజయం ద్వారా తెలుస్తుంది.

## అలా చేస్తే చాలు అంటూ సలహా ఇస్తున్న మాజీ స్పిన్నర్




భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రస్తుతం స్పిన్నర్లను ఎదుర్కోవడంలో కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ 38 బంతుల్లో 22 పరుగులకే అవుట్ అయ్యాడు. అతన్ని లెగ్ స్పిన్నర్ రిషద్ హుస్సేన్ అవుట్ చేయగా, అతను బౌలింగ్‌కు ముందు 10 డాట్ బాల్స్ ఆడాడు. కోహ్లీ స్ట్రైక్ రొటేట్ చేయలేకపోవడం, మిడిల్ ఓవర్లలో స్కోరింగ్ రేటు తగ్గిపోవడం భారత జట్టును ఒత్తిడిలోకి నెట్టింది.కేవలం బంగ్లాదేశ్ మ్యాచ్‌నే కాకుండా, కోహ్లీ ఇటీవలి కాలంలో లెగ్ స్పిన్నర్లకు వ్యతిరేకంగా కొంత నష్టపోతున్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ చేతిలో రెండుసార్లు ఔట్ అయ్యాడు. అంతే కాకుండా, శ్రీలంక పర్యటనలో కూడా అక్కడి స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొనలేక ఇబ్బంది పడ్డాడు. టెస్టు క్రికెట్‌లోనూ ఈ సమస్య కొనసాగింది, ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో 10 ఇన్నింగ్స్‌లలో కేవలం 184 పరుగులే చేశాడు. ఈ పరిస్థితిపై స్పందించిన భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, కోహ్లీ మానసికంగా ఒత్తిడిలో ఉన్నాడని అభిప్రాయపడ్డాడు. “నెమ్మదిగా బౌలర్లు, ముఖ్యంగా లెగ్గీలు అతనికి కొంత ఇబ్బంది కలిగిస్తున్నారు. లెగ్ స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొనడం కోసం అతను ప్రణాళికతో ముందుకు రావాలి. డాట్ బాల్స్‌ను సింగిల్స్‌గా మార్చడానికి మార్గం కనుగొనాలి. ఫామ్ లేనప్పుడు, ఎక్కువ సమయం తీసుకుంటారు. అదే కోహ్లీ విషయంలోనూ జరుగుతోంది. క్రికెట్ ఎంతటి గొప్ప ఆటగాడైనా పరీక్షిస్తూనే ఉంటుంది” అని హర్భజన్ పేర్కొన్నాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..